# పెండ్లి

రచయిత: కె. యం. దేవర్.

అప్పుడే వచ్చిన "హిందూ" పుటలు తిరుగ వేస్తూ కూలబడ్డా ఈజీచైరులో. ఎదురుగా ప్రత్యక్షమయ్యాడు మా సూరి.

"రా కూర్చో. ఇన్నాళ్ళనుండి కనపడటంలేదేంరా. నేమంటే నీకు నీశాంతకున్....." అనేసరికి మావాడు Shakespeare మొఖంవేశాడు [అంటే మా బాచిలో ఎప్పుడు ఏడుపుముఖంతో ఉండేవాళ్ళని Shakespeares అంటాం.]

"ఆ మాటెత్తకురా నా దగ్గర" అన్నాడు తలవంచుకుని. ఏదో రభసా ఉందనుకొని "ఏంరా అట్లా అంటున్నావేం. అసలుసంగతి చెప్పరా వింటాం" అనేసరికి మొదలెట్టాడు మావాడు.

"పెళ్లి వద్దన్నకొద్దీ, మా నాన్న వినకుండా, ఇంతకన్నా మంచిసంబంధంరాదని ముడిగట్టాడా, అదేంముహూర్తమోగాని శని పెద్దమ్మోరు దాపురించిందిరా. ఒకళ్ళనిడిచిపెడితే ఒకళ్ళకు మలేరియా. ఈ పెళ్లికని ఐదువందలప్పుచేసాడు. తెల్లారిలేస్తే వాళ్ళ పీకులాట. మా తమ్ముడి చదువుకి స్వస్తి చెప్పాడు. ఇక నాసంగతంటావా. కాలేజీలో చేరేటప్పుడు కట్టానురా జీతం. మళ్ళీకడితే ఒట్టుపెట్టు. మొన్న Examination fee కట్టేటప్పుడు అంతా కడితేగాని పుచ్చుకోమన్నారు.

"మరి కట్టావా" అన్నా సిగరెట్టు ముట్టిస్తూ.

"ఎక్కడకట్టేదిరా, పదా ఇరవైయా ...180 రూపాయలు. విను. ఇంట్లోనా డబ్బులేదు. మందులకి మాకులకి డాక్టర్లకే పోశాం. అప్పు ఎవరిస్తారు మొన్న ఐదు వందలు తీరిస్తేగా—

"మామగార్ని అడగకపొయ్యావా" అన్నాను కీవిగా.

"అంతా అయినయి. సంగతంతా చెప్తావిను. మామగారిదగ్గరకెళ్లా. చెప్పవలసిందంతా చెప్పా. లేదు అన్నాడు. పోనీ ఒక 80 అన్నా ఇమ్మన్నా [వంద ఎట్లాగన్నా దొరుకుతుందని] మళ్లీ లేదు అన్నాడు. నాకు బలే మండిపోయింది, ఏడవాలో! మొత్తుకోవాలో నవ్వాలో తెలీలా. వెంటనే బండెక్కా భోజనంచెయ్యకుండానే... "నారాయణ".

"ఆ రోజెట్లాగో గడిచిపోయింది. ఇంట్లోనుంచి బయటికి కదల్లా. తెల్లారింది. Late fee తో కట్టవలసిన టైము కూడ అయిపోయింది. ఇక నేకూడ చదువుకి స్వస్తి చెప్పా.

"మంచిపనిచేశావు. చదివి, మేమేమి యేదుస్తున్నాము. M. S. M. లు కంట్రాక్టు తీసుకొన్నాము" అన్నా.

"పోనీ డబ్బు ఇవ్వకపోతే సరేగదా-వచ్చినవాళ్ళందరితో అంటాడట" చదువు

మానెయ్యాలిసివస్తదని చెప్పలేదే ఎట్లా కోట్లా తెచ్చిచ్చేవాడ్ని" — ఇంకొకళ్ళతో పెండ్లిచేసుకునేదాక చదివాడు తఱవాత ఇంకెందుకని ఆపేశాడు'' అంటాడట. ఇది వింటూంటే మా మామని మ్రింగెయ్యాలని పిస్పించిందిరా. కాని వంచేస్తాము...

ఇట్లావుండగా మొన్న మార్చిలో వచ్చాడు. మామామ కార్యంసంగతి కనుక్కొర్ధామని. మా నాన్నవాళ్లు మా అబ్బాయినే అడగండనేసరికి నాదగ్గరకొచ్చాడు. నాలుగుపెట్టా. ఇదివరకువున్న పగంతా తీర్చేసుకున్నా. నా ఘాటుమాటలు వినేసరికి మూటముల్లి సర్దుకుని కాలికి బుద్ధిచెప్పాడు. మా నాన్నవాళ్లు సర్దిచెప్పవచ్చారు. నాకసలిప్పుడుడక్కరలేదన్నా కార్యముగీర్యము". 'ఇప్పుడొద్దు చలికాలంలో ...... అన్నానా అన్నాను పొగనివదుల్తూ.''

"పోరా నీ గడుసుమాటలునువ్వూ. ఏడాదయింది. ఉత్తరాల్లేవు పత్రాలు లేవు. చదివిస్తున్నాడట కాన్వెంటులో. నిజంగా గోపీ అప్పటినుంచి ఈ పెళ్ళిళ్ళంటే విరక్తిపుట్టిందోయి.''

"అయితే ఇప్పుడు పెళ్ళిపై విరక్తి కల్గి-ప్రేమలో పడ్డావన్నమాట."

"పోరా నీదంతా ఎగతాళి.''

''ఎగతాళేముందిరా. అందరు అనుకుంటుందేగా...పక్కింటి ప్లీడరుగారి ద్వితీయ పుత్రికను......"

"పోరా ఫూల్" అంటూ గప్పన నవ్వేశాడు. నాకూ నవ్వొచ్చింది. లేచి చూస్తే ఏముంది. అంతా చీకటి.

